**శంభో మహాదేవ**

# శ్రీ నందననామ సంవత్సర శుభ ముహూర్తాలు

## 2012 - 2013

**ఈ సంవత్సరం ముహూర్తాలు నిర్ణయించడానికి గ్రహగతులు అనుకూలంగా లేవు. మొత్తం మీద మూఢమి, గ్రహణాలు, కర్తరి, నెలపొడుపు, గ్రహగతులు బాగా లేకపోవుట మొత్తం వెరసి శుభముహూర్తాలు నిర్ణయించడం కష్టంగా ఉంది. నా పరిజ్ఞానం సహకరించిన మేరకు కొన్ని ముహూర్తాలు వ్రాయుచున్నాను. ఇవి సంపూర్ణ శుభముహూర్తాలుగా భావించవద్దు. స్థానిక పండితులు, మీ ఇంటి పురోహితుని సలహాలతో శుభకార్యాలు చేయండి. నేను వ్రాసిన ముహూర్తాన్నే నమ్ముకోవద్దు.**

### చైత్ర మాసము

**2012 - మార్చి- 23** **శుక్రవారం** చైత్ర శుద్ధ పాడ్యమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మిథునలగ్నం మ.12.01ని॥లకు దస్త్రారంభం, వ్యాపారాదులు, పంచాంగ పూజ.

**2012- మార్చి- 24** **శనివారం** చైత్ర శుద్ధ విదియ, రేవతి నక్షత్రం, మిథునలగ్నం ఉ.11.45 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం.

**2012- మార్చి- 24** **శనివారం** చైత్ర శుద్ధ తదియ, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నము, రా.1.20 ని॥లకు వివాహము.

**2012- మార్చి- 25** **ఆదివారం** చైత్ర శుద్ధ తదియ, అశ్విని నక్షత్రం, మిథున లగ్నం, ఉ. 11.12 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారం.

**2012- మార్చి- 28** **బుధవారం** చైత్ర శుద్ధ షష్ఠి, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం రా. 1.13ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- మార్చి- 29** **గురువారం** చైత్ర శుద్ధ సప్తమి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం రా.1.09 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- ఏప్రిల్ - 05** **గురువారం** చైత్ర శుద్ధ చతుర్దశి, ఉత్తర నక్షత్రం, మిథున లగ్నం, ఉ11.54 ని॥లకు వివాహం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం. దేవతా ప్రతిష్ఠలు. ధనుర్లగ్నం రా. 1.06 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- ఏప్రిల్- 07** **శనివారం** చైత్ర బహుళ పాడ్యమి, చిత్త నక్షత్రం, మిథున లగ్నం ఉ. 11.52 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, కేశఖండన.

**2012- ఏప్రిల్ - 08** **ఆదివారం** చైత్ర బహుళ విదియ, స్వాతి నక్షత్రం, మిథున లగ్నం, ఉ. 11.51 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనము, వివాహము.

**2012- ఏప్రిల్- 14** **శనివారం** చైత్ర బహుళ నవమి, శ్రవణ నక్షత్రం, మిథునలగ్నం, ఉ. 11.21 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనము, వ్యాపారాదులకు.

**2012- ఏప్రిల్ - 15** **ఆదివారం** చైత్ర బహుళ ఏకాదశి, ధనిష్ఠ నక్షత్రం, మీనలగ్నం, తె. 4.32 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- ఏప్రిల్ - 16** **సోమవారం** చైత్ర బహుళ ఏకాదశి ధనిష్ఠ నక్షత్రం, మిథునలగ్నం, ఉ. 9.37 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

### వైశాఖ మాసము

**2012- ఏప్రిల్ - 24** **మంగళవారం** వైశాఖ శుద్ధ చవితి, రోహిణి నక్షత్రం, మీనలగ్నం, (తెల్లవారితే బుధవారం) తె. 4.41 ని॥లకు శంఖుస్థాపన, వివాహం, గృహప్రవేశం.

**2012- ఏప్రిల్ - 25** **బుధవారం** వైశాఖ శుద్ధ చవితి, మృగశిర నక్షత్రం, మిథునలగ్నం ఉ. 10.43 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, వ్యాపారాదులకు

**వైశాఖ జ్యేష్ఠ మాసములలో మౌఢ్యములు ఉన్నాయి. ముహూర్తాలు లేవు. గురుమౌఢ్యమి (29.04.2012 ఆదివారం నుండి 29.05.2012 మంగళవారం వరకు) శుక్రమౌఢ్యమి (1.06.2012) శుక్రవారం నుండి 10.06.2012 ఆదివారం వరకు) ఆషాఢమాసం ముహూర్తాలు లేవు.**

### శ్రావణ మాసము

**2012- జూలై - 21** **శనివారం** శ్రావణ శుద్ధ తదియ మఖనక్షత్రం మిథునలగ్నం తె. 4.58 ని॥లకు వివాహము.



Copyright © 2012 mulugu.com All Rights Reserved

**2012- జూలై- 23** **సోమవారం** శ్రావణశుద్ధ పంచమి, ఉత్తర నక్షత్రం, తులా లగ్నం మ. 12.01 ని॥లకు (అభిజిత్) సర్వ శుభాలకు, అన్నప్రాశన, అక్షరాభ్యాసం.

**2012- జూలై - 25** **బుధవారం** శ్రావణ శుద్ధ సప్తమి చిత్త నక్షత్రం, తులాలగ్నం మ. 12.01 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు, శుభకార్యచర్చలకు.
మేషలగ్నం రా. 11.58 ని॥లకు గృహప్రవేశం.

**2012- జూలై - 26** **గురువారం** శ్రావణశుద్ధ నవమి, స్వాతి నక్షత్రం, మిథునలగ్నం తె. 3.05 ని॥లకు వివాహము.

**2012- జూలై - 28** **శనివారం** శ్రావణశుద్ధ దశమి అనూరాధ నక్షత్రం, మకర లగ్నం, సా. 6.22 ని॥లకు నిశ్చితార్థము, శుభకార్యచర్చలకు, వ్యాపారాదులకు.

**2012- జూలై - 28** **శనివారం** శ్రావణ శుద్ధ ఏకాదశి, అనూరాధ నక్షత్రం, మేషలగ్నం రా.12.10ని॥లకు వివాహ, గృహప్రవేశములకు. శ్రావణ శుద్ధ ఏకాదశి, అనూరాధ నక్షత్రం, మిథునలగ్నం తె.4.11 ని॥లకు వివాహ, గృహప్రవేశ, శంకుస్థాపన.

**2012- జూలై - 30** **సోమవారం** శ్రావణశుద్ధ ద్వాదశి, మూల నక్షత్రం, సింహలగ్నం ఉ. 7.14 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

**2012- ఆగస్టు - 01** **బుధవారం** శ్రావణ పౌర్ణమి, ఉత్తరాషాఢ నక్షత్రం, తులాలగ్నం, ఉ. 11.28 ని॥లకు అన్నప్రాశన, వివాహం, అక్షరాభ్యాసం, దేవతా ప్రతిష్ఠలు. శ్రావణ పౌర్ణమి, శ్రవణ నక్షత్రం, మేషలగ్నం రా.12.16 ని॥లకు వివాహము.

**2012- ఆగస్టు- 02** **గురువారం** శ్రావణ బహుళ పాడ్యమి, శ్రవణ నక్షత్రం, తులాలగ్నం, మ. 12.10 ని॥లకు సర్వశుభాలకు, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

**2012- ఆగస్టు - 02** **గురువారం** శ్రావణ బహుళ పాడ్యమి, ధనిష్ఠ నక్షత్రం, మేషలగ్నం రా.11.55ని॥లకు, వివాహం, గృహప్రవేశం శ్రావణ బహుళ పాడ్యమి, ధనిష్ఠ నక్షత్రం, మిథునలగ్నం తె.4.10 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- ఆగస్టు - 04** **శనివారం** శ్రావణ బహుళ తదియ, శతభిష నక్షత్రం, తులాలగ్నం, ఉ. 11.55 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు, శుభకార్య చర్చలకు.

**2012- ఆగస్టు - 05** **ఆదివారం** శ్రావణ బహుళ చవితి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మేషలగ్నం, రా. 11.30 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- ఆగస్టు - 06** **సోమవారం** శ్రావణ బహుళ పంచమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, తులాలగ్నం మ.12.01 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు, శుభకార్య చర్చలకు,

**2012- ఆగస్టు - 08** **బుధవారం** శ్రావణ బహుళ సప్తమి అశ్వినీ నక్షత్రం మిథునలగ్నం, రా. 3.01 ని॥లకు వివాహం, గృహప్రవేశము, సర్వ శుభాలకు.

**2012- ఆగస్టు - 11** **శనివారం** శ్రావణ బహుళ దశమి, రోహిణి నక్షత్రం, మకరలగ్నం సా. 5.28ని॥లకు నిశ్చితార్థ శుభకార్యచర్చలకు, వ్యాపారాదులకు.

**2012- ఆగస్టు - 11** **శనివారం** శ్రావణ బహుళ దశమి, రోహిణి నక్షత్రం, మిథునలగ్నం రా.3.10 ని॥లకు వివాహం, గృహప్రవేశము.

**2012- ఆగస్టు - 12** **ఆదివారం** శ్రావణ బహుళ దశమి, రోహిణి నక్షత్రం, సింహలగ్నం ఉ.8.01 ని॥లకు వివాహ, ఉపనయన, వ్యాపారాదులకు, అన్నప్రాశన, అక్షరాభ్యాసం.

**2012- ఆగస్టు - 13** **సోమవారం** శ్రావణ బహుళ ఏకాదశి, మృగశిర నక్షత్రం,

MULUGU.COM



Copyright © 2012 mulugu.com All Rights Reserved

సింహాలగ్నం ఉ.7.18 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసము, కేశఖండన.

**అధిక భాద్రపద, నిజ భాద్రపదమాసములలో ముహూర్తాలు లేవు.**

## ఆశ్వీయుజ మాసము

**2012- అక్టోబరు - 18 గురువారం** ఆశ్వీయుజ శుద్ధ చవితి, అనురాధ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 11.07 ని॥లకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, వ్యాపారాదులకు.

**2012- అక్టోబరు - 19 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి, మూలా నక్షత్రం, కన్యాలగ్నం, తె. 5.03 ని॥లకు వివాహము.

**2012- అక్టోబరు - 20 శనివారం** ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 11.15 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం.

**2012- అక్టోబరు - 24 బుధవారం** ఆశ్వీయుజ శుద్ధ దశమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 10.55 ని॥లకు వివాహము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

**2012- అక్టోబరు - 24 బుధవారం** ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి, శతభిష నక్షత్రం, కర్కాటక లగ్నం, రా.11.46ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- అక్టోబరు - 25 గురువారం** ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి, శతభిష నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.11.30ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

**2012- అక్టోబరు - 26 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కర్కాటకలగ్నం రా. 11.33 ని॥లకు వివాహం, గృహప్రవేశములకు.

**2012- అక్టోబరు - 26 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం (తెల్లవారితే శనివారం) కన్యలగ్నం, తె. 4.18 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- అక్టోబరు - 27 శనివారం** ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి ఉత్తరాభాద్ర నక్షత్రం, మకరలగ్నం మ. 12.10 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, దేవతా ప్రతిష్ఠలు, సర్వశుభాలకు.

**2012- అక్టోబరు - 27 శనివారం** ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, కర్కాటక లగ్నం, రా.11.33ని॥లకు వివాహం, గృహ ప్రవేశము లకు.

**2012- అక్టోబరు - 28 ఆదివారం** ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.28ని॥లకు వివాహం, అన్నప్రాశన, అక్షరాభ్యాసము, వ్యాపారాదులకు.

**2012- అక్టోబరు - 29 సోమవారం** ఆశ్వీయుజ పౌర్ణమి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 11.04 ని॥లకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, వ్యాపారాదులకు, దేవతా ప్రతిష్ఠలకు.

**2012- నవంబరు - 01 గురువారం** ఆశ్వీయుజ బహుళ తదియ, రోహిణి నక్షత్రం, మకర లగ్నం, ఉ. 11.45 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనము, దేవతా ప్రతిష్ఠలు.

**2012- నవంబరు - 02 శుక్రవారం** ఆశ్వీయుజ బహుళ చవితి, మృగశిర నక్షత్రం, మకర లగ్నం ఉ. 11.38 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, ఉపనయనము.

**2012- నవంబరు - 02 శుక్రవారం** ఆశ్వీయుజ బహుళ చవితి, మృగశిర నక్షత్రం, సింహ లగ్నం రా.2.14ని॥లకు వివాహం, గృహప్రవేశములకు.

**2012- నవంబరు - 03 శనివారం** ఆశ్వీయుజ బహుళ పంచమి, మృగశిర నక్షత్రం, మకరలగ్నం మ.12.01ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం దేవతా ప్రతిష్ఠలు, వివాహము.

**2012- నవంబరు - 04 ఆదివారం** ఆశ్వీయుజ బహుళ షష్ఠి, పునర్వసు నక్షత్రం, సింహాలగ్నం రా. 2.12ని॥లకు వివాహం, గృహప్రవేశము.



Copyright © 2012 mulugu.com All Rights Reserved

**2012- నవంబరు - 05సోమవారం** ఆశ్వీయుజ బహుళ షష్ఠి , పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.12 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

**2012- నవంబరు - 07బుధవారం** ఆశ్వీయుజ బహుళ నవమి, మఖనక్షత్రం, సింహలగ్నం రా. 1.31 ని॥లకు వివాహము.

**2012- నవంబరు - 08గురువారం** ఆశ్వీయుజ బహుళ దశమి, మఖ నక్షత్రం, కర్కాటకలగ్నం రా.10.47ని॥లకు వివాహము.

**2012- నవంబరు - 10శనివారం** ఆశ్వీయుజ బహుళ ఏకాదశి, ఉత్తర నక్షత్రం, మకరలగ్నం ఉ. 11.19 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసము. దేవతాప్రతిష్ఠలు, వివాహం.

## కార్తీక మాసము

**2012- నవంబరు - 14బుధవారం** కార్తీక శుద్ధ పాడ్యమి అనూరాధ నక్షత్రం, కర్కాటకలగ్నం, రా. 10.30 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- నవంబరు - 17శనివారం** కార్తీక శుద్ధ పంచమి, ఉత్తరాషాఢ నక్షత్రం, కన్యాలగ్నం, రా. 2.58 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- నవంబరు - 18ఆదివారం** కార్తీకశుద్ధ షష్ఠి, శ్రవణ నక్షత్రం, సింహలగ్నం రా. 1.10 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- నవంబరు - 18ఆదివారం** కార్తీకశుద్ధ షష్ఠి, శ్రవణ నక్షత్రం, కన్యాలగ్నము, రా. 3.30 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- నవంబరు - 19సోమవారం** కార్తీకశుద్ధ సప్తమి శ్రవణ నక్షత్రం, మకరలగ్నం ఉ.11.41 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు.

**2012- నవంబరు - 19సోమవారం** కార్తీకశుద్ధ సప్తమి శ్రవణ నక్షత్రం, కర్కాటక లగ్నం, రా. 9.58 ని॥లకు గృహప్రవేశము, వ్యాపారాదులకు.

**2012- నవంబరు - 21బుధవారం** కార్తీకశుద్ధ నవమి శతభిష నక్షత్రం, కర్కాటక లగ్నము, రా. 9.54 ని॥లకు వివాహం, గృహప్రవేశం.

**2012- నవంబరు - 22గురువారం** కార్తీక శుద్ధ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కన్యలగ్నము, రా. 2.34ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- నవంబరు - 23శుక్రవారం** కార్తీకశుద్ధ ఏకాదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, సింహలగ్నము, రా.12.50 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- నవంబరు - 24శనివారం** కార్తీకశుద్ధ ద్వాదశి, రేవతి నక్షత్రం, కర్కాటక లగ్నము, రా. 9.53 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- నవంబరు - 25ఆదివారం** కార్తీకశుద్ధ త్రయోదశి, అశ్విని నక్షత్రం, కన్యాలగ్నము, రా.2.26ని॥లకు వివాహాది, సర్వశుభాలకు.

**2012- నవంబరు - 29గురువారం** కార్తీకబహుళ పాడ్యమి, మృగశిర నక్షత్రం, కర్కాటక లగ్నము, రా.9.17ని॥లకు వివాహం, గృహప్రవేశము. సింహలగ్నము రా.12.58 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 01శనివారం** కార్తీకబహుళ తదియ, పునర్వసు నక్షత్రం, సింహలగ్నము, రా.12.38 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 02ఆదివారం** కార్తీక బహుళ చవితి, పునర్వసు నక్షత్రం, కుంభలగ్నము, ఉ.11.28ని॥లకు వివాహం, అన్నప్రాశన, అక్షరాభ్యాసము. దేవతాప్రతిష్టలు.

**2012- డిసెంబరు - 05బుధవారం** కార్తీక బహుళ సప్తమి, మఖనక్షత్రం, కర్కాటక లగ్నము, రా.8.56ని॥లకు వివాహము.

**2012- డిసెంబరు - 07శుక్రవారం** కార్తీక బహుళ నవమి, ఉత్తరనక్షత్రం, కుంభ లగ్నము,



MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

మ.12.10 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసము, దేవతా ప్రతిష్టలు, వ్యాపారాదులకు, శుభకార్యచర్చలకు.

**2012- డిసెంబరు - 07శుక్రవారం** కార్తీక బహుళ నవమి, ఉత్తర నక్షత్రం, సింహ లగ్నము, రా. 12.14 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 08శనివారం** కార్తీక బహుళ దశమి, హస్త నక్షత్రం, సింహ లగ్నము, రా. 11.51 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 09ఆదివారం** కార్తీక బహుళ ఏకాదశి చిత్త నక్షత్రం, కన్యాలగ్నం రా. 1.43 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

## మార్గశిర మాసము

**2012- డిసెంబరు - 15శనివారం** మార్గశిర శుద్ధ తదియ, ఉత్తరాషాఢ నక్షత్రం, సింహలగ్నం, రా. 11.43ని॥లకు వివాహము, గృహప్రవేశములకు.

**2012- డిసెంబరు - 16ఆదివారం** మార్గశిర శుద్ధ చవితి, శ్రవణ నక్షత్రం, సింహ లగ్నం, రా.11.01నిలకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 17సోమవారం** మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, కుంభలగ్నం, ఉ. 11.30 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, దేవతా ప్రతిష్ఠలు, ఉపనయనము.

**2012- డిసెంబరు - 21శుక్రవారం** మార్గశిర శుద్ధ నవమి, రేవతి నక్షత్రము, కుంభలగ్నము, ఉ.10.15ని॥లకు వివాహము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, దేవతాప్రతిష్ఠలు.

**2012- డిసెంబరు - 22శనివారం** మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, కుంభ లగ్నము ఉ.11.18ని॥లకు వివాహము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనము.

**2012- డిసెంబరు - 22శనివారం** మార్గశిర శుద్ధ దశమి, అశ్విని నక్షత్రం, సింహలగ్నం, రా.10.35 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 26బుధవారం** మార్గశిర శుద్ధ త్రయోదశి, రోహిణి నక్షత్రం, కుంభ లగ్నము, ఉ.10.30ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, శుభకార్యాలకు.

**2012- డిసెంబరు - 26బుధవారం** మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిణి నక్షత్రం, సింహలగ్నము, రా.10.30ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 27గురువారం** మార్గశిర పౌర్ణమి, మృగశిర నక్షత్రం, సింహ లగ్నము, రా. 10.30 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2012- డిసెంబరు - 29శనివారం** మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం. సింహలగ్నం రా 10.46 ని॥లకు వివాహము, గృహ ప్రవేశములకు.

**2013- జనవరి - 03 గురువారం** మార్గశిర బహుళషష్ఠి, ఉత్తర నక్షత్రం, సింహలగ్నం, రా. 10.45 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2013- జనవరి - 04 శుక్రవారం** మార్గశిర బహుళ సప్తమి, హస్త నక్షత్రం, సింహ లగ్నము, రా. 9.59 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2013- జనవరి - 07 సోమవారం** మార్గశిర బహుళ దశమి, స్వాతి నక్షత్రం, కుంభ లగ్నము ఉ. 9.15 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, కేశఖండన.

## పుష్యమాసము-శూన్యమాసము ముహూర్తాలు ఉండవు.

## మాఘమాసము

**2013- ఫిబ్రవరి - 13 బుధవారం** మాఘశుద్ధ చవితి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మీనలగ్నము, ఉ.9.01ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, శుభకార్య చర్చలకు. కన్యలగ్నము రా. 9.01 ని॥లకు వివాహము,

ద్వితీయ వివాహానికి శుక్రుడే కారకుడు.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

**శ్రీ నందననామ సంవత్సర**

# నవనాయక ఫలితాలు

**1. రాజు-శుక్రుడు:-** శుక్రుడికి రాజ్యాధిపత్యం రావడం వల్ల వినూత్నమైన పథకాలు అమలులోకి వస్తాయి. పరిపాలనా పరంగా నియంతృత్వం కొనసాగుతుంది. పరిపాలన ఏకపక్షంగా ఉంటుంది. ఉమ్మడి నిర్ణయాలు ఉండవు. సురాపానకారకో శుక్రః అను ప్రామాణికమును అనుసరించి మద్యపాన వినియోగం అధికమవుతుంది. యువతీ యువకుల జీవితాలలో మద్యపానం ఓ భాగమవుతుంది. పరిపాలనలో స్త్రీ ఆధిపత్యం పెరుగుతుంది. వర్గపోరాటాలు అధికమవుతాయి. పరిపాలనలో చురుకుదనం లోపిస్తుంది. అధికారుల పాలనలో పరిపాలన నడుస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఇదొక వినూత్న అధ్యాయము. అవినీతిపరులను శిక్షించడంలో ముఖ్య స్థానాలలో వున్నవారు వెనకడుగు వేస్తారు. ప్రజాజీవితంలో, పరిపాలనలో న్యాయ వ్యవస్థ శక్తికి మించి పని చేస్తుంది. కోర్టు తీర్పులు మార్గదర్శకాలు అవుతాయి. ముఖ్య స్థానాలలో ఉన్న వ్యక్తుల బాధ్యతారాహిత్యమే ఇందుకు కారణం అవుతుంది. మహత్తరమైన ఆలోచనలను ప్రజలకు సేవ చేసే అంశాలను చక్కగా బేరీజు వేసుకున్న పాలకులు వాటిని అమలు చేసే విషయంలో విఫలమవుతారు. రాష్ట్రంలో ఏదో ఒక మూల అశాంతి, నిత్యం నినాదాలు, విమర్శల హోరు, విషాద ఛాయలు, దుస్సంఘటనలు చోటు చేసుకుంటాయి. రణ నినాదాలతో ఘోషిస్తున్న యుద్ధభూమిని మరిపిస్తుంది. బలమున్న వాడిదే రాజ్యం, చట్టాలు ఆశ్చర్యకరంగా కొంతమంది మీద పనిచేయవు. ప్రజల ఆలనాపాలనా చూసి అవినీతి లేని సమాజంలో అందరూ సమంగా పరిగణింపబడే ఆరోగ్యకర సమాజం నిర్మించడంలో పాలకులు విఫలమవుతారు. గ్రామాలలో రావణకాష్ఠాలను రగిలించకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితి సంభవం. కుల, మత, వర్గ ప్రాంతీయ ద్వేషాలతో ప్రజలు మానసికంగా విడిపోవడం జరుగుతుంది. బ్రాహ్మణ గ్రహానికి రాజ్యాధిపత్యం రావడం మంచిది కాదు. సమస్యలకు పరిష్కారాలు సమస్యలే అవుతాయి. రోగం ఒకళ్ళకి వైద్యం మరొకళ్ళకి అన్నట్లుగా అన్ని రంగాలలో ఇదే పరిస్థితి నెలకొంటుంది. ఆత్మీయుల ప్రేమాభిమానాలను, సహకారాన్ని కూడా డబ్బులతోనే కొనుక్కోవలసిన దుస్థితి సమాజంలో ఏర్పడుతుంది. నిజాయితీకి బంగారు సంకెళ్ళు పడతాయి. అవినీతికి, దోపిడీకి ఆధ్యాత్మిక కేంద్రాలు నిలయమవుతాయి. రోజుకొక దైవాంశ సంభూతుడు పుట్టుకొచ్చి ప్రజలను దోచుకుంటాడు. ఆధ్యాత్మిక వ్యాపారం మూడుపూవులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న రాజకీయ స్థితిగతులు మారతాయి. ప్రపంచ వ్యాపితంగా భూకంపాలు అధికం. భూచర-ఖేచర వాహన ప్రమాదాలు అధికమవుతాయి. ప్రచండమైన ఎండాకాలం ఎన్నో సమస్యలకు దారి తీస్తుంది. ఆయుర్వేదం ముసుగులో ఆముదం రాసే వైద్యులు పుట్టుకొస్తారు. వీళ్ళిచ్చే మందులు, సలహాలు ప్రజలకు ప్రాణాంతకమవుతాయి.



**2. మంత్రి-శుక్రుడు :-** బ్రాహ్మణ గ్రహానికి మంత్రిత్వం రావడం మంచిదే. స్త్రీలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తారు. అధికారులు, ప్రభుత్వం స్త్రీలకు అనుకూలంగా వ్యవహరిస్తారు. భార్యాబాధితులు అధికం అవుతారు. విడాకుల సంఖ్య పెరుగుతుంది. యువతీ, యువకులు మద్యపానానికి, మత్తు పదార్థాలకు బానిసలవుతారు. నార్కొటిక్ డ్రగ్స్‌కు సంబంధించిన కేసులు ఎక్కువగుతాయి. మన సాంప్రదాయానికి, సంస్కృతికి ఇది గొడ్డలి పెట్టుగా పరిగణిస్తుంది. కఠినమైన మరో సమస్యగా మారుతుంది. బెల్టుషాపుల వల్ల గ్రామాలలో విద్వేషాలు, స్త్రీలలో ఆందోళన పెరుగుతాయి. మతమార్పిడి వ్యాపారంగా మారుతుంది. భార్యాభర్తల మధ్య చిన్నచిన్న విభేదాలు కూడా ఎడబాటుకే దారితీస్తాయి. అవినీతిపరులైన వారు చట్టం చేతుల్లో చిక్కుకోవడం జరుగుతుంది. పాలు, నెయ్యి, మద్యం, తీపి పదార్థాలు, ఆకుకూరలు, పండ్లు, పూలు అధిక ధరను కలిగి ఉంటాయి. కరువుకాటకాలు సంభవిస్తాయి. త్రాగునీటి సమస్య ఏర్పడుతుంది. ఉత్పాతాలు సంభవిస్తాయి. అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ప్రకృతి బీభత్సాలకు కారణంగా తీవ్రంగా నష్టపోతాయి. ఎక్కువశాతం వ్యాపారాలు గొప్ప లాభసాటిగా ఉండవు. అందరి దృష్టి బంగారంపైనే ఉంటుంది. అప్రకటిత నిర్జన సంచారం (కర్ఫ్యూ) రక్తాధ్యాయానికి సాక్షీభూతమై నిలుస్తుంది. విదేశీ వ్యామోహం, విదేశీ వివాహాల మోజు అన్ని హద్దులను దాటిపోతుంది. పర్వతప్రాంతాలలో సముద్రమధ్య దీవులలో సముద్ర తీరప్రాంతాలలో దుస్సంఘటనలు సంభవించి విషాద ఛాయలు, విషణ్ణ రోదన, వేదనలు చారిత్రక విషాదానికి కారణమవుతాయి.

**3. సేనాధిపతి- గురుడు:-** బ్రాహ్మణ గ్రహానికి సేనాధిపత్యం మంచిది కాదు. సమాజంలో వేద ప్రవృత్తి పెరుగుతుంది. బలహీనులపై దాడులు జరుగుతాయి. స్త్రీలపై అత్యాచారాలు జరుగుతాయి. బలవంతులైన వర్గాల మధ్య ఆధిపత్య పోరు సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుంది. పొరపాటు నిర్ణయాల వల్ల సంభవించిన నష్టం ద్వారా తిరిగి సాధించేది పొరపాటు నిర్ణయాలే. అధ్యాపకుల, ఉపాధ్యాయుల ప్రవర్తన ఆక్షేపణీయంగా ఉంటుంది. నిర్బంధ విద్య అమలులోకి వస్తుంది. తల్లిదండ్రులు కూడా ముందుచూపు లేకుండా నిర్బంధ విద్యకు ఆమోదం తెలుపుతారు. విద్య ఖరీదైనదని మరోసారి ఋజువవుతుంది. ధన బలాన్ని బట్టి విద్యలో స్థాయి, స్థానం నిర్ణయించ బడుతుంది. సైనికుల వల్ల దేశానికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రవాద శక్తులు బలం పుంజుకుంటాయి. జైలు నుండి పారిపోయే ఖైదీలు అధికం అవుతారు. క్రీడా, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో స్త్రీలకు అఖండ ఖ్యాతి వస్తుంది. వేద పాఠశాలలు అభివృద్ధి చెందుతాయి. నాయకుల ఆదేశాలకు వ్యతిరేకంగా అధికారగణం ప్రవర్తిస్తుంది.

**కలహ మూలకారణము ఈర్ష్యయే అవుతున్నది.**

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

మారణాయుధాల వినియోగం, కొనుగోళ్ళు అధికం అవుతాయి. అధిక ఖర్చు తప్పదు. రక్షణ బడ్జెట్ పెరుగుతుంది.

**4. సస్యాధిపతి- చంద్రుడు :-** చతుష్షష్టి కళాకోవిదుడైన చంద్రునికి సస్యాధిపత్యం వచ్చింది. ఇందువల్ల వ్యవసాయరంగం సామాన్యంగా ఉంటుంది. పేదలకు ఆహార ధాన్యాల పరమార్థం అందుతుంది. వివిధ రకాల కారణాల వల్ల ధాన్యం నష్టపోవలసి వస్తుంది. జల ఉపద్రవాలు అధికం. వాతావరణ పరిస్థితులు వ్యవసాయానికి పెద్దగా అనుమతించవు. తీవ్రమైన తుఫానులు సంభవిస్తాయి. తినుబండారాలు, శీతల పానీయాలు, కళారూపాలు, సినిమాలు, టీవీలు సమాజంలో వివిధ రకాల అనారోగ్యకర పరిస్థితులకు కారణం అవుతాయి. అన్ని రకాల ధాన్యములు, సరకుల ధరలు విశేషంగా పెరుగుతాయి. బంగారం వెండి ధరలు హెచ్చుగానే ఉంటాయి. మినుములు, కందులు, మిరపకాయలు, పొగాకు ధరలు అధికంగా ఉంటాయి. బ్లాక్‌మార్కెట్ విజృంభిస్తుంది.



నకిలీ నూనెలు, నెయ్యి, పూజా సామాగ్రి ప్రజా జీవితంలో ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి. రకరకాల వస్త్రాలు, విచిత్ర వస్తువులు, ఆటలు, లక్కీ స్కీంలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. దొంగస్వామీజీల వల్ల హిందూధర్మ శాస్త్రానికి మచ్చలు ఏర్పడతాయి. దేవుళ్ళను పక్కనబెట్టి దొంగస్వామీజీల చుట్టూ తిరిగే ప్రజలు అధికం అవుతారు. కాషాయ వస్త్రం చాటునే కర్కశమైన కార్యక్రమాలు జరుగుతాయి. పశుసంపదకు యమగండకాలం దాపురించినది. మాంసపు కర్మాగారాలను నిరోధించడంలో అందరూ విఫలమవుతారు. క్రీడలలో దేశానికి ప్రఖ్యాతి లభిస్తుంది. క్రీడాకారుల భద్రత విషయంలో కఠినమైన జాగ్రత్తలు అవసరము.

**5. ధాన్యాధిపతి- శని :-** ధాన్యం గిడ్డంగులు ఖాళీ అవుతాయి. ప్రపంచంలో ఆహారధాన్యాల కొరత ఏర్పడుతుంది. వేరుశనగ, మెంతులు, నువ్వుల నూనె, పాలు, పెరుగు, నెయ్యి, నవధాన్యాల ధరలు, పసుపు, ఉల్లి, వెల్లుల్లి, అపరాల ధరలు ఆకాశంలో ఉంటాయి. తినకపోతే నీరసం-తింటే అరగని పరిస్థితి, ఇబ్బంది ఏర్పడుతుంది. నల్లనువ్వులు వృద్ధి చెందుతాయి. నల్లరేగడి నేలలో వ్యవసాయం కొంత మెరుగ్గా ఉంటుంది. పాడుబడిన బంజరు భూములు అధిక ధర కలిగి ఉంటాయి. అకాల వర్షాలు, తుఫానుల వల్ల ఆహార ధాన్య నష్టం జరుగుతుంది. సత్రాలు, మఠాలలో అన్నదాన సత్రాలలో ఆహార పంపిణీ బాగుంటుంది. హోటల్, రేట్లు రెట్టింపు అవుతాయి. దోపిడీకి కేంద్ర బిందువులవుతాయి. కల్తీ నూనెలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.



**6. అర్ఘ్యాధిపతి - గురుడు :-** ప్రజలకు సువర్ణం మీద మోజు పెరుగుతుంది. వైట్ కాలర్ నేరాలు అధికమవుతాయి. ప్రజలలో సిద్ధాంత పరమైన విభేదాలు అధికమవుతాయి. ప్రఖ్యాతి చెందిన ఆర్థిక సంస్థలు దివాలా తీస్తాయి. ముఖ్యదేశాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుంది. దేవాలయాల్లో వినూత్నసంస్కరణలు అవసరమవుతాయి. ఆధ్యాత్మిక గురువుల ఆధిపత్యం పెరుగుతుంది. ప్రజలలో ప్రాబల్యం పెరుగుతుంది. వేదాధ్యయనం, వేదముల అభివృద్ధి బాగుంటుంది. దేవాలయాలలో వేద ఘోష ప్రపంచ శాంతిని కోరుకుంటుంది. ప్రజలలో ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం, దానగుణం పెరుగుతాయి. గో సంరక్షణ కార్యక్రమాలు వేగవంతం అవుతాయి. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. వైభవంగా ఉత్సవాలు, పూజలు జరుగుతాయి.

**7. మేఘాధిపతి - గురుడు :-** పట్టణ ప్రాంతాలలో మేఘాలు బాగా వర్షిస్తాయి. ఈదురు గాలులతో కూడిన వర్షపాతం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. గాలిలో వేగం పెరుగుతుంది. పర్వత ప్రాంతాలలో వర్షం బాగా కురుస్తుంది. కొండలను పోలిన మేఘాలు నిరాశ కలిగిస్తాయి. సందేశ రహిత మేఘాలే ఈ సంవత్సరం గోచరిస్తున్నాయి. ఋతుపవనాలు ఆలస్యం అవుతాయి. వర్షపాతం తక్కువ. శ్రీ ఖరనామ సంవత్సరంలో ఏర్పడిన ఇబ్బందులను శ్రీ నందననామ సంవత్సరంలో అధిగమించలేము. ఎండాకాలం దయారహితంగా ఉంటుంది.



**8. రసాధిపతి- బుధుడు :-** ఆధునిక విజ్ఞానం, పరికరాలు దేశానికి పెను సవాలుగా నిలుస్తాయి. రస సంబంధమైన వస్తువులు, ఫార్ములాలు, విద్రోహశక్తుల చేతుల్లోకి వెళతాయి. స్త్రీలపై అత్యాచారాలు నిరోధించడానికి కఠినమైన చట్టాలు ఇంకా అవసరమని సమాజం, ప్రభుత్వం గుర్తిస్తుంది. రాతి నూనెలు అధికధర కలిగి ఉంటాయి. సమర్థుడైన నాయకుడు, నాయకత్వం లేక ప్రజలు ఇబ్బంది పడతారు. ప్రజల దీన రోదన అరణ్య రోదనే అవుతుంది.

**9. నీరసాధిపతి - చంద్రుడు :-** చంద్రునికి నీరసాధిపత్యం వచ్చింది. నిజమైన కళారూపాలకు, కళాకారులకు గుర్తింపు లభించదు. అవార్డులు, రివార్డులు, బిరుదులు, అన్నీ అంగట్లో సరుకు మాదిరి అవుతాయి. ఉన్నత స్థానాలలో ఉన్నవారు అవినీతి ఆరోపణలతో పరువు పోగొట్టుకుంటారు. కుంభకోణాలలో ఇరుక్కుంటారు. భారీ స్కాంలు బయటపడతాయి. వ్యక్తిగత బలహీనతలతో అపఖ్యాతి పొందుతారు. ఆంధ్ర, బర్బర, కళింగ, మగధ దేశములకు గాంధారీ దేశమునకు (ఆఫ్ఘనిస్తాన్) అరిష్టకాలము దాపురించినది. అగ్ని పర్వతాలు విస్ఫోటనం చెంది ప్రకృతి ముందు మానవుడు బలహీనుడని మరోసారి ఋజువవుతుంది.

భగవత్ సృష్టిలో వ్యర్థమైనది ఏదీ లేదు.

Copyright © 2012 mulugu.com All Rights Reserved
MULUGU.COM

## ఆర్థిక , విదేశీ వ్యవహారాలకు అనుకూల శుభసమయాలు

ఆర్థిక పరమైన లావాదేవీలు-విదేశీయాన సంబంధిత విషయాలు-ప్రస్తుత సమాజంలో ముఖ్యమైనవి. బ్యాంకు ఎకౌంట్స్ ప్రారంభించడానికి, ఋణము తీసుకొనడానికి ఆర్థిక ప్రయోజనాలు ఆశిస్తూ దరఖాస్తులు చేయడానికి, మీకు రావలసిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలకు మరియు ధనం పెట్టుబడిగా పెట్టడానికి అనువైన శుభసమయాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విదేశీయాన ప్రయత్నాలకు, అందుకు సంబంధించిన సంభాషణలకు, అప్లికేషన్స్ పూర్తి చేయడానికి శుభసమయాలు ఇవ్వడం జరిగింది. ఇందులో ఇచ్చిన ముహూర్తాలు ఆఫీసు వేళలలో లేదని భావించవద్దు. అందుకు సంబంధించిన సంతకాలు ముహూర్త సమయంలో చేసి ఆఫీసు వేళల్లో సమర్పించవచ్చు.

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2012 మార్చి 24 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 మార్చి 25 | ఆదివారం | ఉ.08.10-09.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 మార్చి 28 | బుధవారం | ఉ.09.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 మార్చి 30 | శుక్రవారం | ఉ.06.10-07.12వ | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీ వ్యవహారాలకు |
| 2012 ఏప్రిల్ 02 | సోమవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 ఏప్రిల్ 08 | ఆదివారం | ఉ.08.10-9.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 ఏప్రిల్ 15 | ఆదివారం | ఉ.08.10-9.13వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 ఏప్రిల్ 19 | గురువారం | ఉ.07.44-8.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 ఏప్రిల్ 26 | గురువారం | ఉ.07.41-8.40వ | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీ వ్యవహారాలకు |
| 2012 ఏప్రిల్ 28 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 మే 31 | గురువారం | ఉ.10.55-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 జూన్ 14 | గురువారం | ఉ.07.45-8.20వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 జూన్ 21 | గురువారం | ఉ.07.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 జూన్ 22 | శుక్రవారం | ఉ.06.10-07.13వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 జూన్ 29 | శుక్రవారం | ఉ.06.10-7.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 జూలై 05 | గురువారం | ఉ.07.25-08.16వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 జూలై 06 | శుక్రవారం | ఉ.06.10-07.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 జూలై 08 | ఆదివారం | ఉ.08.12-09.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 జూలై 13 | శుక్రవారం | ఉ.05.10-06.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 జూలై 20 | శుక్రవారం | ఉ.09.20-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 జూలై 21 | శనివారం | ఉ.07.45-08.42వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 జూలై 25 | బుధవారం | ఉ.09.11-10.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 జూలై 28 | శనివారం | ఉ.07.45-08.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 ఆగస్టు 04 | శనివారం | ఉ.10.45-11.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 ఆగస్టు 09 | గురువారం | ఉ.07.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 ఆగస్టు 12 | ఆదివారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 ఆగస్టు 15 | బుధవారం | ఉ.09.15-10.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 ఆగస్టు 20 | సోమవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 ఆగస్టు 29 | బుధవారం | ఉ.09.10-09.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 సెప్టెంబరు03 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 సెప్టెంబరు05 | బుధవారం | ఉ.09.12-10.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 సెప్టెంబరు17 | సోమవారం | ఉ.06.15-07.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 సెప్టెంబరు28 | శుక్రవారం | ఉ.09.45-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 అక్టోబరు 07 | ఆదివారం | ఉ.08.12-09.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 సెప్టెంబరు10 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 సెప్టెంబరు24 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 సెప్టెంబరు27 | శనివారం | ఉ.10.45-11.24వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 నవంబరు02 | శుక్రవారం | ఉ.09.20-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 నవంబరు04 | ఆదివారం | ఉ.08.30-09.31వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 నవంబరు09 | శుక్రవారం | ఉ.09.30-10.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 నవంబరు23 | శుక్రవారం | ఉ.06.10-07.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 డిసెంబరు03 | సోమవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 డిసెంబరు06 | గురువారం | ఉ.07.45-08.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 డిసెంబరు17 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 డిసెంబరు19 | బుధవారం | ఉ.09.15-10.13వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 డిసెంబరు21 | శుక్రవారం | ఉ.06.10-07.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2012 డిసెంబరు22 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2012 డిసెంబరు30 | ఆదివారం | ఉ.08.20-09.21వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జనవరి 04 | శుక్రవారం | ఉ.06.10-07.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జనవరి 07 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జనవరి 12 | శనివారం | ఉ.10.45-11.20వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జనవరి 13 | ఆదివారం | ఉ.08.20-09.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జనవరి 16 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జనవరి 18 | శుక్రవారం | ఉ.09.45-10.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జనవరి 24 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఫిబ్రవరి 01 | శుక్రవారం | ఉ.06.10-07.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఫిబ్రవరి 03 | ఆదివారం | ఉ.08.30-09.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఫిబ్రవరి 11 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఫిబ్రవరి 15 | శుక్రవారం | ఉ.06.10-07.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఫిబ్రవరి 20 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |

ప్రయత్నశీలికి మాత్రమే భగవత్ సహాయం లభిస్తుంది.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

శంభోమహాదేవ

# నవగ్రహ సంచార భాష్యాలు-2012-2013

## జరగబోవు సంఘటనలు

- **2012 డిసెంబరు 21-భూమి సురక్షితం. యుగాంతం కాదు.**
- అష్టకష్టాలలో అమెరికా-ఆర్థికస్థితి పతనం. ఉత్తర-దక్షిణ అమెరికాల్లో ప్రకృతిబీభత్సాలు తీవ్ర తుఫానులు, జల ప్రళయాలు, భూకంపాలు.
- తిరోగమనంలో బ్రిటన్ -యూరప్ దేశాలు
- భారత్-అమెరికా స్నేహసంబంధాలు నూతనమైన మలుపులు తిరుగుతాయి. (బలపడతాయి).
- క్షీణించనున్న అమెరికా -పాక్ సంబంధాలు
- శత్రువుకు-శత్రువు-మిత్రుడు చైనా-పాకిస్తాన్ చెట్టాపట్టాల్.
- శత్రుదేశాల పరంగా భారత్‌కు పలు ఇబ్బందులు-రక్షణశాఖలో నూతన మార్పులు.
- మనదేశంలో మరికొన్ని భారీ కుంభకోణాలు బయటపడతాయి.
- అంతరిక్ష పరిశోధనలు 90% విజయవంతం అవుతాయి.
- కేంద్రంలో రాజకీయ అధికార మార్పులు.
- ఉత్తరప్రదేశ్‌లో హంగ్ అసెంబ్లీ -ముఖ్యమంత్రి మాయావతికి కొద్దిపాటి మొగ్గు.
- గుజరాత్‌లో నరేంద్రమోడీకి ప్రజల మద్ధతు.
- ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ అనిశ్చితి స్థితి కొనసాగుతుంది.
- ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లో, కోల్‌కటా, అస్సాం, తమిళనాడు రాష్ట్రాలకు ప్రకృతి బీభత్సాల ప్రతికూల కాలం.
- గత సంవత్సరం అన్నాడియంకె అధినేత్రి జయలలిత జాతకం బాగుందని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం జాతకం బాగాలేదు.
- ఈ సంవత్సరం అక్టోబరు-నవంబరు నెలలు పరీక్షాకాలం.
- అమెరికా వెళ్ళే వాళ్ళ సంఖ్య తగ్గుతుంది. వెళ్ళేవారిలో ఉత్సాహం తగ్గుతుంది.
- అభివృద్ధి దిశగా జర్మనీ పయనం.
- ఈ సంవత్సరం కొద్దికాలం ఆయిల్ సంక్షోభం ఏర్పడుతుంది.వ్యవసాయం గిట్టుబాటుకాదు.
- ప్రపంచ వ్యాపితంగా ఆహారధాన్యాల కొరత ఏర్పడుతుంది.
- ఉల్కాపతనాలు, జలబీభత్సాలు,భూకంపం, భూచలనం-దయలేని సూర్యుడు సముద్రం ప్రపంచ వ్యాపితంగా పెనుకష్టాలకు, విషాదాలకు కారణం అవుతాయి. ప్రకృతి ముందు మానవుడు బలహీనుడని మరోసారి ఋజువవుతుంది. భూసూక్తం పఠించాలి. దైవ ప్రార్థనలు ఆధ్యాత్మిక మార్గమే పరిష్కారం.
- దేశ వ్యాపితంగా కాంగ్రెస్‌పార్టీ బలహీనపడుతుందని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పులేదు.
- మంటెత్తుతున్న ధరలు తట్టుకోలేని మధ్యతరగతి ప్రజలు (ఆంధ్రప్రదేశ్).
- సామాన్య మానవుని దుస్థితి పరాకాష్టకు చేరుతుంది. (ఆంధ్రప్రదేశ్)
- ఎవరు ఏ పార్టీలో ఉన్నారో! తెలియని స్థితి (ఆంధ్రప్రదేశ్)
- తెలంగాణా ఉద్యమం మరో రూపంలో కొనసాగుతుంది. ప్రత్యేక తెలంగాణా వస్తుంది.
- కెప్టెన్ ధోనీకి విమర్శలు-ప్రతికూల కాలం.
- అశ్విన్ జాతకం చాలా బాగుంది.
- ఆయుర్వేదానికి సువర్ణయోగం రానున్నది. ( 9సంవత్సరాల క్రితం చెప్పిన జోస్యంలో మార్పులేదు. నకిలీ వైద్యుల పట్ల జాగ్రత్త వహించండి)
- ఋతుపవనాలు గతి తప్పుతాయి.
- సుగంధ ద్రవ్యాల ధరలు విపరీతంగా పెరుగుతాయి.
- తమలపాకు పంట దెబ్బతింటుంది.
- ఆధ్యాత్మిక కేంద్రాలలో భక్తులు దోపిడీకి గురౌతారు.
- కోడిగుడ్డు, మాంసము ధరలు అధికమవుతాయి.
- మత్స్యకారులకు, చేనేత కారులకు కఠినకాలం.
- మహానగరాలలో అరాచక శక్తులు మళ్లీ విజృంభిస్తాయి.
- శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు సాఫల్యం చెందుతారు.
- మావోయిస్టులు చారిత్రాత్మక హింసాయుత ఘటనలు సృష్టిస్తారు.
- కొద్దికాలం సమాచార వ్యవస్థకు గడ్డుకాలం.
- భయం నీడలో మావుడు-భద్రత లేని జీవితాలు.
- చెట్ల పెంపకం, పూల మొక్కల పెంపకం అధికమవుతుంది.
- వాతావరణ పరిక్షణకు అగ్రపీఠం. (కఠిన చర్యలు)



Copyright © 2012 mulugu.com All Rights Reserved

MULUGU.COM

- దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం- అంతర్గత భద్రతా వైఫల్యాలు.
- గుజరాత్, మహారాష్ట్రలలో భూ చలనం.
- హిమాలయ పర్వత శ్రేణులు కంపించును. నేపాల్‌కు ప్రతికూల కాలం.
- వ్యవసాయ రంగంలో ఒడిదుడుకులు.
- చింతపండు అధిక ధర కలిగి ఉంటుంది.
- గ్రామాలలో వర్గ పోరాటాలు, ప్రాంతీయ విభేదాలు నూతన సమస్యలు సృష్టిస్తాయి.
- ఇండియన్ క్రికెట్ టీం బాగా రాణిస్తుంది. క్రికెటర్ విరాట్‌కోహ్లీ , రోహిత్ శర్మ అద్భుతంగా రాణిస్తారు.
- గ్రహశకలాలు భూమికి సమీపంగా వస్తాయి.
- అంతరిక్షపరిశోధనలో కొత్త విషయాలు ఆశ్చర్యం కలిగిస్తాయి.
- తెలంగాణాలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు నిరాదరణ.
- కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యద్యూరప్పకు ప్రతికూల కాలమని చెప్పడం జరిగింది. గత సంవత్సరం చెప్పిన జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పులేదు.
- మాజీ ప్రధాని దేవేగౌడకు ఇబ్బందులు
- దేశసరిహద్దుల్లో ఉద్రేకభరిత వాతావరణం.
- బీహార్, గుజరాత్‌లకు ప్రకృతి బీభత్సాల తాకిడి, భూకంపం సంభవించే అవకాశం ఉంది.
- భారతీయ జనతా పార్టీకి మంచిరోజులు వస్తాయి- ఆధిపత్య పోరు అధికమవుతుంది.
- క్రీడాకారుల భద్రతా విషయంలో విశేష జాగ్రత్తలు అవసరం.
- అద్వానీ రథచక్రాలు శరవేగంతో ముందుకు కదులుతాయి. యు.పి.ఎ.కు గడ్డుకాలం.
- సచిన్ టెండూల్కర్ నూతన రికార్డులు, హర్భజన్ సింగ్‌కు గడ్డుకాలం
- ప్రత్యేక తెలంగాణా విషయమై గత సంవత్సరం వ్రాసిన ఫలితంలో మార్పులేదు.
- అమెరికాలో ఆహారధాన్యాల కొరత.
- కేంద్రమంత్రి సుశీల్ కుమార్ షిండే జాతకంలో విపరీత రాజయోగం నడుస్తోంది.
- మత మార్పిడి వ్యవహారాలు అత్యంత వివాదాస్పదం అవుతాయి. ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.
- సిరియా అధ్యక్షుడు ఆసాద్‌కు తిరుగుబాటు దారుల ముప్పు.
- జల,థర్మల్ విద్యుత్ కేంద్రాలలో భారీ ప్రమాదాలు.
- పాక్ విదేశాంగ మంత్రి హీనారబ్బని ఖర్‌కు భద్రతాపరమైన చిక్కులు.
- కూడని పనులకు నిలయాలు కానున్న పుణ్యక్షేత్రాలు.
- అఫ్ఘన్ ఉగ్రవాది హోఖానికి నౌకాదళాల చేతిలో ప్రాణహాని.
- శ్రీనందననామ సంవత్సరంలో కూడా వెంటాడనున్న విద్యుత్ కోత (ఆంధ్రప్రదేశ్).
- భాగ్యనగరంలో ఎక్కువ కానున్న నైజీరియన్‌ల దందాలు.
- ఎక్కువ కానున్న ఎర్రచందనం స్మగ్లింగ్ ఊపిరి సలపని అటవీ అధికారులు.
- ఇక జరిగేవన్నీ ఆన్‌లైన్ మోసాలే తస్మాత్ జాగ్రత్త.
- ఉపగ్రహ శకలాలతో భూమికి, మనుషులకు ఏర్పడనున్న ముప్పు (భయభ్రాంతులవుతారు.)
- వివాదాస్పదంగా మిగలనున్న మంచి ప్రధాని మన్మోహన్‌సింగ్.
- సెల్‌ఫోన్‌ల వాడకంలో ముప్పు తేల్చనున్న పరిశోధనలు
- రెండు తలల తాటి చెట్టు, మూడుకాళ్ళ శిశువు, ఆరుకాళ్ళ దూడలు, ప్రకృతి వైపరీత్యాలు, వింతలు శ్రీనందననామ సంవత్సరంలో సర్వసాధారణం.
- ప్రాజెక్టు టెండర్ల కుంభకోణాలు కోకొల్లలుగా బయటపడతాయి.
- విదేశీ నేరస్తుల అడ్డాగా హైదరాబాద్.
- కొత్తరకం వైరస్‌తో విలవిలలాడనున్న మన్యప్రాంత ప్రజలు
- అన్నాహజారేకు అసమ్మతి బెడద.
- మరో నియంతకు గడాఫీ దారిలో చెల్లనున్న కాలం. (అతని పేరు ‘ హ ’తో మొదలు)
- మళ్ళీ కష్టాల కడలిలో పత్తిరైతు.
- పూర్తిగా దెబ్బతిననున్న ఇరాన్, వెనిజులాలతో అమెరికా దౌత్య సంబంధాలు.
- సంచలనాలకు కేంద్రబిందువుగా వికిలిక్స్.
- బురదజల్లుకోవడంలో ఒకరిని మించిన ఒకరుగా క్రికెట్ ఆటగాళ్ళు.
- భక్తులకు ఊరట కలిగించే టి.టి.డి. నూతన విధానాలు- యాత్రికుల మెప్పుపొందుతాయి.
- ఎ.పి.లో సిమెంట్ పరిశ్రమకు రానున్నది గడ్డుకాలం.
- గనుల కుంభకోణాలలో భారీగా అధికారుల అరెస్ట్.
- రోదసీలో ఇస్రో ముప్పన్నెల విజయాలు.
- భారత్‌లో పెరగనున్న విమాన ప్రమాదాలు.
- బయటపడనున్న యం.పి. లాడ్స్ గోల్‌మాల్ భాగవతం. (ఎం.పి. ఫండ్స్)
- ఆఫ్ఘన్ పోలీస్, నిఘా విభాగాలలో తాలిబన్ ఉగ్రవాదులు.
- ఆఫ్ఘన్‌లో కష్టాలను ఎదుర్కోనున్న నాటో కూటమి దళాలు.

**మౌనమనే ఆయుధంతో కలహాన్ని జయించవచ్చు.**

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

- కాందహార్, జలాలబాద్‌లలో ఉగ్రవాద సంస్థల విలయతాండవం.
- సమర్ధ సి.ఇ.ఓ.గా నరేంద్రమోడీ అవతారం.
- ఆంధ్రప్రదేశ్ రోడ్లకు తీరని రక్తదాహం, శాస్త్రీయ విధానాల అమలులో జాప్యం ( రోడ్ల నిర్వహణలో )
- అంతరిక్షంలో గతి తప్పనున్న ఉపగ్రహాలు.
- పాక్, ఆఫ్ఘన్ సరిహద్దులలో ఉద్రవాదుల దాడులు నిత్యమృత్యుకేళీ.
- భారత్‌లో కొన్ని పార్టీలకు జాతీయ ప్రయోజనాల కన్నా ఎన్నికల లబ్దిపైనే మక్కువ. అని ఋజువగుతుంది (మరోసారి.)
- నీరు, రాష్ట్ర పరిధిలోని అంశం అని తెలియకుండా, రాష్ట్రాన్ని పాలించే రాజకీయ నాయకులు వస్తారు.
- మహానగరాలలో మళ్ళీ విధ్వంసకాండలు.
- **2జి** వివాదంలో ఉన్నత ప్రముఖులు (ఆ పేర్లు చిదంబర రహస్యాలే!).
- ఐ.టి రంగానికి శ్రీనందననామ సంవత్సరం గడ్డుకాలమే అవుతుంది.
- గని రాజులకు మళ్ళీ గునపం దెబ్బలు.
- సిక్కిం, బూటాన్‌లలో ఈ సంవత్సరము కూడా భూకంపాలు.
- తియ్యని మాటలతో భారత్ గొంతు కోయడానికి సిద్ధం అవనున్న చైనా పాలకులు.
- ఎగబాకనున్న ధరలకు సామాన్యుడే సమిధ.
- మత్తుపదార్ధాలు ఎక్కడ దొరికినా! మూలం భాగ్యనగరమే!
- శ్రీనందనలో భారీగా పెరగనున్న అన్నిరకాల ప్రభుత్వ పన్నులు.
- మనీ సర్క్యులేషన్ మోసాలు అధికం అవుతాయి.
- రైతు గుండె కోతకు ప్రకృతే కాదు. ప్రభుత్వమూ కారణమే.
- ప్రపంచదేశాలు గుర్తించనున్న శాకాహర విశిష్టత.
- విదేశాలలో వెల్లడి కానున్న గోమాత మహిమలు.
- కుక్క కడుపున పిల్లి, పందికడుపున ఏనుగు ఈ సంవత్సర వింత వార్తలే!
- అంతర్జాతీయ మాదక ద్రవ్య ముఠాలకు అడ్డాగా మారనున్న హైదరాబాద్.
- అవినీతి, ఆరోపణల ఊబిలో యు.పి. ప్రభుత్వం (మాయావతి)
- వరుస పేలుళ్ళతో ఉలిక్కిపడనున్న కాశ్మీర్ ప్రజలు
- ఆంధ్రప్రదేశ్ పోలీసులకు సవాల్‌గా మారనున్న ఇతర రాష్ట్ర దొంగల ముఠాలు
- ఢాకాలో మానవ బాంబుల బీభత్సం, ముఖ్యనాయకుల ప్రణాలకే ఎసరు
- థాయిలాండ్‌లో వరద బీభత్సం, వేలాది పౌరుల ప్రాణాలు గాలిలో దీపాలు.
- హైదరాబాద్‌లో నరహంతకుల ముఠాల హల్‌చల్.
- విమానాశ్రయాలలో పడవలు తిరుగుతాయి.
- కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చి కుక్కగా ముద్రవేయాలి. అదే అమెరికా వైఖరి.
- చిన్న దేశాల పై నియంతలా వ్యవహరించనున్న అమెరికా సంయుక్త రాష్ట్రాలు.
- ఈ సంవత్సరం అంతా స్టాక్‌మార్కెట్ ఒడిదుడుకులే!
- తీరప్రాంత భద్రతా నిఘాలో వైఫల్యాలు.
- విద్యా వ్యాపారాన్ని తలదన్నే వైద్య వ్యాపారం.
- కార్పొరేట్ ఆస్పత్రులలో బయటపడనున్న మోసాలు మీడియానే సాక్షి.
- రాష్ట్రంలో వైద్యుల నిరవధిక సమ్మెలు, రోగులకు మృత్యుఘంటలు,
- నందనలో కూడా అకాల వర్షాలు, రైతన్నలకు చేదు అనుభవాలు.
- ఒకరిపై ఒకరు బురదజల్లుకోనున్న మీడియా (ప్రింట్ & టెలివిజన్)
- వైద్యుల పంట పండించనున్న మధుమేహం వ్యాధి రోగులు.
- భారత్‌లో రైలు ప్రమాదం, మధ్యభారతంలో విషాధ ఛాయలు.
- అమెరికా గేట్లు మూసివేత, ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్ధులపై దాడులు.
- బ్యాంక్‌లలో మోసాల కన్నా బ్యాంక్‌ల మోసాలు ఎక్కువవుతాయి. తస్మాత్ జాగ్రత్త,
- ప్రభుత్వంలో రాజ్యాంగ పదవిలో వున్నవారి జోక్యం అధికం అవుతుంది.
- భగవంతునికి, భక్తునికి డబ్బులే అనుసంధానం దేవస్థానాలు, వ్యాపార సంస్థలుగా మారిపోతాయి.
- ముమ్మరంగా సముద్ర రవాణా మొదలవుతుంది.
- న్యాయ వ్యవస్థలలో లుకలుకలు, ప్రజా బాహుల్యంలో పకపకలు
- ఉల్లి, వెల్లుల్లి ప్రజల జేబుకు చిల్లి.
- ఎన్నో వింతలకు ఆలయాలే! ఆలవాలం ఇదే కలికాలం.
- తీపి, పులుపు వస్తువులు చేదెక్కుతాయి. (బెల్లం,చింతపండు, పంచదార).
- అరణ్యాలు భోజనం చేసే వారు, నదులను అవపోసన పట్టేవాళ్ళకు బ్రహ్మరథాలు.
- ఎరువులో! రామచంద్ర! ఇది ఈ సంవత్సరపు రైతు కేక!
- ఇక అన్నింటికి అధారము ఆధారే! మనిషి కన్నా కాగితానికే విలువ.

**అప్పులేని వాడు నిజమైన పొదుపరి.**

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

- అమెరికాలో భారత బాయబారి నిరుపమరావుకు పేరు ప్రఖ్యాతులు -ప్రస్తుత భారత విదేశాంగ కార్యదర్శి.
- రెవిన్యూశాఖలో తిమింగలాలను పట్టబోతున్న ఎ.సి.బి.
- అందుబాటులో వుండని వేరు శనగ నూనెకు కాళ్ళు.
- మోసపూరిత సాఫ్ట్‌వేర్ కంపెనీలు కో కొల్లలుగా వస్తాయి. యువత పారాహుషార్.
- పిచ్చికుక్కల స్వైర విహారం-అందుబాటులో లేని వ్యాక్సిన్స్, వైద్యం.
- వికలాంగుల అవసరాలకు మరిన్ని వసతులు వచ్చే సమయం ఇది.
- ఎండాకాలం కన్నా వర్షాకాలంలోనే అసౌకర్యానికి గురికానున్న భాగ్యనగర ప్రజలు.
- దేవాలయాలలో విగ్రహాలు, బంగారం, వెండి, చోరీలు అధికం అవుతాయి. పాపం పండే పనులకు చోరులు సిద్ధం.
- ప్రభుత్వ ఉన్నతాధికాలు నియామకాలలో ప్రభుత్వానికి న్యాయపరమైన చిక్కులు.
- ఆర్థిక నేరాలలో రాష్ట్రానికి అత్యున్నత స్థానం గర్వించు తెలుగు సోదరా!
- ఆమెరికాను నమ్మిన అరబ్‌దేశాల గతి పెనంమీద నుంచి పోయిలోకి.
- లోక్‌పాల్, రాక్‌పాల్, అవినీతి రాజుల ముందు ఏ పాలైనా నీళ్ళ పాలే!
- శ్రీనందనలో వర్షం పాటు కన్నా, పిడుగుపాటే అధికం.
- నీరుగారనున్న పావలా వడ్డీ ప్రభుత్వ పథకాలు.
- పోస్టాఫీసే కదా! అని చిన్న చూపు చూడకండి అవికూడా అక్రమాలకు నిలయాలే!
- ఫ్లాప్ అని తెలియని ఓ దర్శకుడి సినిమా ఫ్లాప్.
- చైనాలో, భారత్‌కు, తప్పని సరిహద్దు వివాదాలు, చికాకులు,
- గ్రేటర్ హైదరాబాద్ రాజకీయ రాబందుల భాగవతం బట్టబయలు.
- పేరుకే మురికివాడలు, గజంధర యాభైవేలు.
- రిక్రియేషన్ ముసుగులో కోట్లాది రూపాయలు జూదం, చోద్యం చూస్తున్న ప్రభుత్వం.
- అన్ని పరీక్షలలో అవకతవకలే, లీక్‌లకు కాదేది అనర్హం.
- మనుష్యులను మింగి వేయడంలో మ్యాన్‌హోల్స్‌ది ప్రధాన పాత్ర అవుతుంది.
- పండగ ఏదైనా నిఘా నీడలోనే భాగ్యనగరం.
- బంగారానికి పెరగడమే పని, గొలుసు దొంగలకు చేతినిండాపని.
- టర్కీ, చిలీ,హైతీలలో భూకంపాలు కొనసాగుతాయి.
- పరిశోధనలకు అందని నూతన వైరస్‌లతో ప్రజారోగ్యం, రోగాల పాలు.
- బి.సి.సి.లో లుకలుకలు క్రీడాభిమానుల పకపకలు.
- భూ బకాసురులపై గిరిజన, ఆదివాసీయుల తిరుగుబాటు.
- సింధ్‌రాష్ట్రంలో, (పాకిస్థాన్) ఆత్మాహుతి దాడులు అత్యధికంగా ప్రాణనష్టం.
- హాంకాంగ్‌లో వరద బీభత్సం, ప్రజా జీవనం స్తంభన.
- స్థానిక ఎన్నికలలో ఇక స్త్రీలకే ఆధిపత్యం.
- ఇరాన్ అల్జీరియాలలో భూమి వణికి, ప్రజలను వణికిస్తుంది.
- కూలనున్న దేవాలయ గోపురాలు, శిఖరాలు, ధ్వజస్తంభాలు.
- ఆలయాలే చోరులకు కేంద్రబిందువులు దైవమా బహుపరాక్.
- ఒక గ్రాము మూడువేలు దాటనున్న బంగారం ధర.
- వెండి ధర వెనక్కి, ముందుకి.
- చైనా, న్యూజిలాండ్‌లలో ప్రకృతి వైపరీత్యాలు తప్పని స్థితి.
- ఎలక్ట్రానిక్ మీడియాకు పగ్గాలు, చట్టాలు బిగుస్తాయి.
- మారన్, ఎటయ్యానీరన్.
- వలవేసిన కొద్దీ బయటపడే 2జి తిమింగలాలు.
- ఇరాన్, ఇరాక్‌లు ప్రళయానికి సంసిద్ధంగా ఉండాల్సిన సమయాలు.
- జాతీయ, బ్యాంక్‌ల మధ్య తీవ్ర పోటీ అనివార్యం.
- అంతా కల్తీమయం, ప్రజారోగ్యానికి, తీవ్రభంగం.
- అన్నాహజారే బృందంపై బురదజల్లే ప్రయత్నాలు బెడిసి కొడతాయి.
- మూలకణ చికిత్స దిశగా సాగుతున్న పరిశోధనలలో పురోగతి.
- గో సంతతి అభివృద్ధికి దేశ వ్యాప్తంగా చర్యలు ముమ్మరం అవుతాయి.
- కంటతడి పెట్టని అన్నిదాత ఉన్నాడంటే అది అతిశయోక్తి అవుతుంది.
- క్రికెట్‌లో రాణించలేని నెహ్రా.
- ఉమేష్ యాదవ్, వరుణ్ అరోన్, రహేన్‌లు, ఈ సంవత్సరము క్రికెట్ అశాకిరణాలు, అశ్విన్, జడేజాలు, ఓజా, రోహిత్ శర్మ, రైనాలు రాణిస్తారు. వి.వి.ఎస్.లక్ష్మణ్‌కు ప్రత్యేక ఖ్యాతి.
- చైన్ స్నాచింగ్‌లు ఎక్కువయ్యే కాలం. సోదరీమణులారా తస్మాత్ జాగ్రత్త.
- అందుబాటులో లేని భూగర్భ జలాలు, ఇంకా పాతాళానికి చేరుతాయి.
- నకిలీ కన్‌సల్ టెన్సీల గుట్టురట్టు-భారీగా నకిలీ కరెన్సీ చలామణి.



Copyright © 2012 mulugu.com All Rights Reserved
MULUGU.COM

- ప్రత్యేక తెలంగాణా పేరుతో ఆవిర్భవించనున్న కొత్త కూటములు.
- మంచుకూడా మనుషులపై పగపడుతుంది.
- 108 వైద్య సర్వీసులకు వైద్యం అవసరమవుతుంది.
- అన్నపూర్ణ ఆంధ్రప్రదేశంలో ఆగని రైతన్నల ఆత్మహత్యలు.
- పాక్ అక్రమిత కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కృషి చేస్తున్న వారిపై దాడులు (గిల్గిటా, బాల్టిస్థాన్)
- పాకిస్తాన్ ప్రజాస్వామ్యానికి ముప్పు.
- ప్రపంచ దేశాలలో శాంతి స్థాపన దిశగా ఈ సంవత్సరము మహిళలదే ప్రథమస్థానం.
- వివాదాస్పదం కానున్న ఒమర్ అబ్దుల్లా చర్యలు.
- విదేశాలలో భారత యువత ఎక్కువమంది స్వదేశానికి తిరిగి పయనం.
- చత్తీస్‌ఘడ్‌లలో ఆగని మావోయిస్టుల దాడులు పోలీస్‌లే పావులు.
- సైక్లింగ్ వ్యాయామానికి ప్రాచుర్యం లభించే సంవత్సరము ఇది.
- పోలవరం సర్వం వివాదాల పరం.
- వెస్టిండీస్ జట్టులో డారెన్, బ్రావో బాగారాణిస్తాడు. కిర్క్ ఎడ్వర్ట్ కూడా రాణిస్తాడు.
- క్రికెటర్ యువరాజ్‌సింగ్‌కు ప్రతికూల కాలం.
- ఆధునిక, సాంకేతిక పరిశోధనలన్నంటికీ మూలం మన వేదాలే! ఆధారాలు లభిస్తాయి.
- దావూద్ ఇబ్రహీంకు గడ్డుకాలం కొనసాగుతుంది.
- మిర్చి, పసుపు, నూనె గింజల పంటలకు ఈ సంవత్సరము ప్రతికూలం.
- దేశరాజధానిలో విషాధ ఘటనలు, సంతాప దినాలు.
- రియల్ ఎస్టేట్స్, ఫ్లాట్స్‌కు కొనసాగనున్న గడ్డుకాలం. (కొన్నిచోట్ల)
- మరికొన్ని అగ్రదేశాలకు చుట్టుకోనున్న ఆర్థిక సంక్షోభం.
- తెలుగుదేశం పార్టీకి గడ్డుకాలమని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పు లేదు.
- పసుపు రైతులు కష్టకాలం అధిగమించవలసి వస్తుంది.
- ప్రజాప్రతినిధులపై దాడులు అధికం అవుతాయి.
- పాలస్తీనా, ఇజ్రాయిల్‌లలో వీధి పోరాటాలు నిత్యకృత్యాలు.
- పాతాళంలోకి భూగర్భ జలాలు
- తవ్విన కొద్ది బయటపడనున్న అక్రమార్కుల ఖనిజాలు.
- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణిస్తాయి. యుద్ధ వాతావరణం నెలకొంటుంది.
- ఎ.యస్.యు.యం.బి.ఆర్. అక్షరాలు గల కంపెనీల షేర్స్ ముందంజలో ఉంటాయి. (కొంతమేరకు).
- బ్యాంకింగ్, ఫార్మా రంగాలు మదుపరులకు లాభాలను ఇస్తాయి.
- ద్విచక్రవాహన ప్రమాదాలు పెరుగుతాయి. యువత వేగానికి కళ్ళెం వేయండి.
- టి.ఆర్.ఎస్.లోకి వలసలు ఆపడం కష్టమే అవుతుంది.
- ప్రజా జీవితంలో న్యాయస్థానాల పాత్ర ప్రధాన ప్రస్తావనాంశమవుతుంది.
- ఒకరిపై ఒకరు న్యాయాస్త్రాలు మరింతగా కొనసాగుతుంది-ఎక్కువవుతుంది.
- ఇక పుంఖాలుగా రాజకీయ నాయకుల కోర్టు వ్యాజ్యాలు.
- గో మూత్రం విలువ, ఔషధ గుణాలు ప్రపంచానికి తేటతెల్లం అవుతాయి.
- సినీ అభిమానుల మధ్య అభిప్రాయ భేదాలు పతాక స్థాయికి చేరుకుంటాయి. నలభై ఏళ్ళక్రితం చరిత్ర పునరావృతం అవుతుంది.
- ప్రముఖుల బ్యాంక్ అకౌంట్స్‌పై ఐ.టి.కన్ను- స్తంభన విచారణ.
- వృద్ధులు, పసికూనలు, మతి స్థిమితంలేని వాళ్ళు రేప్‌కు కాదేది అనర్హం. రెచ్చిపోనున్న కామాంధులు.
- మద్యం, వైద్యం, విద్యా వ్యాపారాలు మినహా మిగిలిన ఏ వ్యాపారాలు బాగుండవు.
- సంతాన సాఫల్యకేంద్రాలు డబ్బులు సంపాదించడంలోనే సాఫల్యం చెందుతాయి 99%. (గత సంవత్సరం చెప్పిన జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పు లేదు).
- పోర్చుగల్, స్పెయిన్, గ్రీస్ దేశాలకు అరిష్టకాలం.
- మద్యం సిండికేట్లు, ఇసుక సిండికేట్ల దందా పరాకాష్ట.
- 2014 నాటికి యు.పి.ఎ. చరిత్ర పరిసమాప్తం.
- పుణ్యనదులకు ప్రతికూల కాలం.
- రాష్ట్రం కరువుకాటకాలతో ఇబ్బందులు పడుతుంది- తమిళనాడులో జలప్రళయం.
- రాజకీయ శృంగార భాగోతాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.
- వివాదాస్పదం కానున్న మమతా బెనర్జీ నిర్ణయాలు (యుపిఎ నుండి నిష్క్రమణ)
- పోటీ పరీక్షలలో స్త్రీలు అఖండ విజయాలు సాధిస్తారు.

**ఏ వ్యక్తి జాతకం నందు ఆయుః ప్రమాణం పరిశీలించలేదు.**



Copyright © 2012 mulugu.com All Rights Reserved



## ములుగు సిద్ధాంతి రుద్రాక్ష ఎంపోరియం

మహిమాన్వితమైన రుద్రాక్ష, గోళాకారము కలిగిన ఫలము. మొక్క విత్తనము. దీనికి ఒక వైపు నుండి మరో వైపునకు ప్రకృతి సిద్ధమైన ధారలుంటాయి. ఈ ధారలనే ముఖములంటారు. రుద్రాక్ష ముఖాల సంఖ్య దానిమీద ఏర్పడే ధారలను బట్టి వివిధ రకాలుగా పేర్కొంటారు. ఒక్కొక్క తరహా రుద్రాక్షని ఒక్కొక్క దేవతా స్వరూపానికి ప్రతీకగాను, ఒక్కొక్క అద్భుతగుణం ఉన్నట్లు పురాణ గ్రంథాలలో చెప్పబడింది. రుద్రాక్ష పవిత్రత పట్ల ఎవ్వరికీ అపనమ్మకం లేదు కానీ! వచ్చిన చిక్కల్లా సరియైన రుద్రాక్ష ఏది? అది ఎక్కడ లభిస్తుంది అన్నదే! వంద సంవత్సరములకు పైగా శైవసంబంధిత క్రతువుల పరిజ్ఞానం, రుద్రాక్షలపట్ల స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి ములుగు వంశంవారు **ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రవేత్త, శైవహోమక్రతుబ్రహ్మ పండిట్ శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు** గారు అందరికీ సుపరిచితమే ! ఎన్నోవేల జ్యోతిష్య ఫలితాలు చెప్పి ప్రజాభిమానం చూరగొన్న శ్రీ ములుగు సిద్ధాంతిగారు ప్రజలకు స్వచ్ఛమైన రుద్రాక్షలు అందజేయాలనే సంకల్పంతో ఈ **" ములుగు సిద్ధాంతి రుద్రాక్ష ఎంపోరియం"** స్థాపించడం జరిగింది. ప్రజలు, ప్రకటనలు చూసి మోసపోకుండా వారికి స్వచ్ఛమైన రుద్రాక్షలు అందజేయడం మా లక్ష్యం.

**స్వచ్ఛమైన అన్ని ముఖాల రుద్రాక్షల కొరకు-**

# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion
Road no. 10 Banjarahills
ఫోన్. 040-65891748, 9014126121.







శ్రీ ములుగురామలింగేశ్వరవరప్రసాదు సిద్ధాంతిగారి

## శ్రీ ఇంద్రాణి పీఠం

**సంపూర్ణ శ్రీ మహాలక్ష్మీ ధనయంత్రము** ఈ సంపూర్ణ ధనయంత్రాన్ని మీ ఇంట్లో పూజగదిలో ఉంచడం వల్ల ఆర్థిక బాధలు నశిస్తాయి. ధన ప్రాప్తి కలుగుతుంది. కుటుంబంలో సౌఖ్యం ఋణబాధల నుంచి విముక్తి కలుగుతాయి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో ఈ ధనయంత్రాన్ని పూజించడం వల్ల మంచి ఫలితాలు తప్పక ఉంటాయి. ఈ సంపూర్ణ మహాలక్ష్మీ ధన యంత్రములో

**1. శ్రీ మహాలక్ష్మీ విగ్రహాము** - ఈ విగ్రహాన్ని మీ ఇంట్లో పూజ గదిలో గాని, వ్యాపార ప్రదేశంలో గాని ఉంచుకోవచ్చు.

**2. శ్రీ కూర్మమేరు యంత్రము** - దీనిని కూడా మీ ఇంట్లో పూజ గదిలోగాని, వ్యాపార ప్రదేశంలో గాని, మహాలక్ష్మీదేవి విగ్రహము ముందు ఉంచవచ్చు.

**3. శ్రీ ధనలక్ష్మీ పాదాలు**- ఈ పాదాలు కూడా విగ్రహం దగ్గర ఉంచుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

**4. శ్రీ ధనలక్ష్మీ యంత్రము** - ఈ యంత్రము పూజ మందిరంలో గానీ, వ్యాపార ప్రదేశములో గానీ ఉంచటం వల్ల ఆర్థికంగా వ్యాపార పరంగా అభివృద్ధి బాగుంటుంది.

**5. శ్రీ ధనలక్ష్మీ కవచం (డాలర్)** - ఈ డాలర్‌ను కుటుంబ యజమాని (లేక) యజమానురాలు మెడలో ధరించడం వల్ల ఆర్థికపరమైన ఒత్తిడులు తగ్గి, ఆర్థికంగా బాగుంటుంది. పై తెలిపిన వాటన్నింటినీ శ్రీ ఇంద్రాణీ పీఠం వారు అతి తక్కువ ధరలో మీకు అందిస్తున్నారు. ఈ సంపూర్ణ ధనయంత్రము కావాల్సిన వారు సంప్రదించండి.

**ఉచితం** **ఆరావళి కుంకుమ మహాలక్ష్మీదేవి పూజ కొరకు** **ధర. రూ. 2000/-**



# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
ఫోన్. 040-65891748, 9014126121.


Copyright © 2012 mulugu.com All Rights Reserved

# శంభో మహాదేవ

మంత్రధారణ లేని యంత్రము, జీవనం లేని శరీరంతో సమానం. రకరకాల పేర్లు చెప్పి యంత్రాలను రాగి రేకుమీద గానీ, వెండి రేకు మీద గానీ, లిఖించి ఇవ్వడం వల్ల ప్రయోజనం శూన్యం. అది కేవలం రాగి, వెండి లోహాల ఖరీదుతో మాత్రమే సరితూగుతుంది. ఇంద్రాణిపీఠం ఆధ్వర్యంలో మీ గోత్ర నామాలతో విధివిధానంగా ప్రతి ఒక్క యంత్రాన్ని 11 రోజులు పూజించి మంత్రధారణ చేసి ధూప, దీప, నైవేద్యాలతో వైదిక సాంప్రదాయాన్ని అనుసరించి యంత్రాలను రూపొందించడం జరుగుతుంది. ఈ యంత్రాలకు అంటు, ముట్టు, మైల సోకకుండా ప్రత్యేకమైనటువంటి రెల్లుగడ్డితో నిర్మించిన ఆశ్రమంలో నిర్వర్తించడం జరుగుతుంది. ఇలా తయారు చేసిన యంత్రాలకు మంచి ఫలితాలు ఉంటాయని పండితుల అభిప్రాయం. మీకు కావలసిన యంత్రాలను ఆర్డరు చేసి మీ గోత్రనామాలను, అడ్రస్సును, ఫోన్ నెంబరు గానీ, సెల్‌ఫోన్ నెంబరు గానీ మీ లేఖలో పొందుపర్చండి. ఈ విధంగా రూపొందించే యంత్రాలకు మంచి ఫలితాలు ఉంటాయని మా భావన.

శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతిగారి ఆధ్వర్యంలో

## శ్రీ ఇంద్రాణి పీఠం

**శ్రీ మహాలక్ష్మీ యంత్రము, శ్రీ హనుమాన్ యంత్రము, శ్రీ మత్స్య యంత్రము, శ్రీ నరఘోష యంత్రము, శ్రీ అష్టలక్ష్మీ యంత్రము, శ్రీమృత్యుంజయ యంత్రము, శ్రీ జనాకర్షణ యంత్రము, శ్రీ సుబ్రహ్మణ్య యంత్రము, శ్రీ దుర్గా యంత్రము, వివిధరకములైన యంత్రములు శ్రీశైలంలో మీ పేరు గోత్రముల మీద అభిషేకం చేసి మీకు కావలసిన యంత్రము పంపగలము.**

పై యంత్రములు కావలసినవారు www.mulugu.com సంప్రదించండి. మాకు details అందిన 20 రోజులలో మీకు కావలసిన యంత్రము పూజించి పంపగలము.

www.mulugu.com
H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
ఫోన్. 040-65891748, 9014126121.

**All Subjects to Hyderabad Jurisdiction only**

Copyright © 2012 mulugu.com All Rights Reserved